# 'మనసు మళ్లింది'

రచన :
కె. రాజ్యలక్ష్మి

గాలిలో వెలిగించిన రెండు అగ్గిపుల్లలూ ఆరిపోయాయి. ఇంతకీ బీడీ అంటుకోనే లేదు. గంగి తన పమిట అడ్డం పెట్టింది యీ సారి. రామిగాడు బీడీ కాల్చుకున్నాడు. ఆ రోజున రాజుగారింట్లో పండగ — రాజుగారి కొడుకు పెళ్ళి — ఏమాత్రమైనా తనకు ముట్టకపోతుందా ? కడుపు నిండా తిని, తేర్చి పడి దొర్లుతారు కాని, కొంచెం యితర్లకు పెట్టాలనే జ్ఞానం ఉండదుగా ? ఇంతకీ రాజుగారి పెళ్లాం, మా తల్లి !

''ఇయ్యాల తిండానికి బాగా దొరుకుతుందా, ఏంటే'' అడిగాడు, రామిగాడు.

''ఏం సెప్పతాం, ఆ అయ్యాల దయ. కనికారం లేదురా''. రెండు మూడు కుక్కలు పారేసిన పులిస్తరాకుల మీదకు పడ్డాయి, పోట్లాడతో.

♦ ♦

''గంగీ !'' రాజుగారి యింటావిడ స్వరం. ఒడి నిండా అన్నం, కూరలూ తెచ్చుకుంది గంగి. ఇద్దరూ బయలుదేరారు గుడిసెకి.

''ఏందిరా, అట్టుండావు. బాగా నేదా ?''
"అవునన్నట్టు'' చూసాడు రామిగాడు. ఒకొక పరిస్థితుల్లో గంగికూడా తెలుసుకో గల్గుతోంది.

అర్ధ రూపాయి గవళ్ళ నాంచారమ్మ కిచ్చి రెండు ముంతల కల్లు తాగితేనే కాని రామిగాడు కులాసాగా ఉండడు. తాగొచ్చి ఆ కాసేపూ, ఏదో ప్రేలుతాడు - తంతాడు - మళ్లా ఎంతో ప్రేమగా తన్ను దగ్గరకు తీసుకుని లాలిస్తాడు.

కొంగున ఉన్న ముడి విప్పి అర్ధరూపాయి రామిగాడి చేతిలో పెట్టింది.

''పోయి తాగిరారా. నువ్వొచ్చేదాకా యీడనే ఉంటా. బేగిరా, సీతింటికి పోనేవ్ ? నీ జిమ్మడ...'' అంది గంగి.

గంగి ఆలోచించింది - తనకు యీ మధ్య కొంచెం కులాసాగా లేకపోవటంచేత యీడు సీతిని వదలలేకుండా ఉన్నాడు. తమకు పుట్టబోయే పాపాయి నన్నా చూసి పాడు బుద్ధులు మానడు గదా !

చాలా సేపటివరకు చూసింది. దూరాన తూలుతూ వస్తున్నాడు. కొంతదూరం ఎదురెల్లి తీసుకొచ్చింది.

''సీతికాడికి పోనావా ?''

''నువ్వెవత్తవే, నన్నడగటానికి ?''

''నీకేం పోయెగాలం - చచ్చినోడా ఎన్నితూర్లు సెప్పినా యినవేం రా ?''

తామర, గజ్జి, దంరద, పుండ్లుచర్మవ్యాధులకు
మెట్రో సాండల్ ఆయింట్‌మెంటు
Metro SANDAL OINTMENT METRO MFG CO
మెట్రో మ్యానుఫ్యాక్చరింగ్ కో.,
109, మింట్ స్ట్రీట్, సాహుకారుపేట, మద్రాసు.
సోల్ సెల్లింగ్ ఏజంట్లు :—
ది ఇండియన్ ట్రేడ్స్ కార్పరేషన్. 321, తంబుశెట్టివీధి, జి.టి., మద్రాసు.

రెండు దెబ్బలు బాదాడు గంగిని.

◆ ◆ ◆

ఇప్పటికి రెండు నెల్లయింది రామిగాడు ఊరి నుంచి లేచి పోయి. సీతికూడా ఆడితోనే పోయింది. పక్క ఊర్లో యిద్దరూ పనిలో చేరి, కేరింతాలు కొడుతూ వళ్ళు మరిచి ఉన్నారని సూరి చెప్పింది.

గంగి యిక పని చెయ్యలేదు. సూరి ఎంతో ప్రేమగా తనే పనిచేస్తూ గంగికి ఆసరా అయింది. రామిగాడి పేరెత్తితే చాలు గంగి మండిపోతుంది. నానా తిట్లు తిడుతుంది. మళ్ళీ ఘెల్లున ఏడుస్తుంది.

గంగి కొడుక్కి చినరామిగాడు పేరుపెట్టుకుని మళ్లా పనిలో ప్రవేశించింది. ఏదో తనకూ పిల్లాడికీ సరిపడేటంతగా సంపాదించుకుని గుడిసెలోనే తల దాచుకుంటోంది.

మేస్త్రీ అడిగాడు "గంగీ మారు మనువు సేసుకోరాదంటే...యిట్టం లేదా ఏం?"

గంగి మాట్లాడలా.

పిల్లాడిని చంక నేసుకుని గుడిసెకు బయలు దేరింది. దారిలో పడి ఉన్న చిన్న చిన్న చితుకులు ఏరుకుంటూ - పొయ్యిలోకి అన్నా పనికొస్తాయి.

గుడిసె ముందు సూరి కూడు వండుతోంది. చూడగానే దగ్గరకొచ్చి అంది నెమ్మదిగా "ఆడొచ్చాడు...సిక్కిపోనాడు."

"ఏడీ?"

"లోనున్నాడు"

లోపలికి వెళ్ళి పిల్లాడిని క్రిందకు దించింది. కొత్త మనిషిని చూడటంతోనే చిన రామిగాడు ఏడుపు ప్రారంభించాడు.

"నేనురా...నీ అయ్యను" పిల్లాడు తల్లిని మరీ కౌగిలించుకున్నాడు. "గంగీ" అన్నాడు రామిగాడు.

"నే నోరిని రా - సీతి కాడికి పో."

"మరిసిపో ఆ పాత ఊసులు. ఇక దాని దగ్గఱకు పోతే......"

"నీ ఊసులుకేం లే!"

మళ్ళీ తనకు వంట్లో కులాసాగా లేకపోయే రోజులు వచ్చేవరకూ ఇంక భయంలేదనుకుంది గంగి!

చదువురాని లోపం

